రాగం: ఆనందభైరవి

తాళం: ఆది

రామభద్ర రఘువీర రవివంశతిలక నీ
నామమే కామధేనువు నమో నమో

1. కౌసల్యానందవర్ధన ఘనదశరథసుత
భాసురయజ్ఞరక్షక భరతాగ్రజ
రాసికెక్కు కోదండరచనవిద్యాగురువ
వాసితో సురలు నిను వడి మెచ్చేరయ్యా

2. మారీచసుబాహుమర్దన తాటకాంతక
దారుణ వీరశేఖర ధర్మపాలక
కారుణ్యరత్నాకర కాకాసురవరద
సారెకు వేదవిదులు జయవెట్టేరయ్యా

3. సీతారమణ రాజశేఖర శిరోమణి
భూతలపుటయోధ్యాపురనిలయా
ఈతల శ్రీవేంకటాద్రి నిరవైన రాఘువ
ఘాత నీ ప్రతాపమెల్ల కడునిండేనయ్యా